The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam s Dominions

గోలకొండ పత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DN: Monday 22-7-1935

103207

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సంపుటము ౧౦ | సంచిక ౨౨

త్రూపుబజారు, హైదరాబాదు (దక్కన్)

శ్రీ యువనామ సం॥ ఆషాఢ బ॥ ౭ సోమవారము ౧౯—౧౦—౧౩౪౪ ఫ.

సం॥ చందా ౬ రూపాయలు

౫ వేల సంవత్సరములకు పూర్వము

భారత నాగరికత

ఆనాటి హైందవ శిల్ప, వాస్తు విజ్ఞానము

శ్రీ కే. యస్. దీక్షితులుగారి రెండవ యుపన్యాసము

గత సంచికలో మదరాసు విశ్వవిద్యాలయమువారు శ్రీ కే. యస్. దీక్షితులుగారిచే నిర్మించిన "సర్ విలియం మేయర్ ఫౌండేషన్" ఉపన్యాసములలో [illegible] మొదటియుపన్యాసమందలి ముఖ్యవిషయములను ఆంధ్రపత్రికనుండి గ్రహించి వ్యాసరూపమున ప్రకటించియుంటిమి. ఇప్పుడు వారు జరిగించిన రెండవయుపన్యాసవిషయములను యీక్రింద వ్యాసరూపమున ప్రకటించుచున్నాము. ఇదియు ఆంధ్రపత్రికనుండియే గ్రహింపబడినది. శ్రీ దీక్షితులుగారు తాము చెప్పదలచిన విషయమును [illegible] చూపించిరి. ఈయుపన్యాసమునందు అయిదువేల సంవత్సరములకు పూర్వము సింధుదేశమునందు నివసించిన ప్రజలలో శిల్పశాస్త్రజ్ఞానము, వాస్తుశాస్త్రవిజ్ఞానము యెట్టిదశలో నుండెనో చెప్పబడినది.

మొదట మొహెంజోదారోయందలి శిల్పిచాతుర్యమును చూతము. ఆపట్టణమందొకటి రెండుస్థలములందు మాత్రము తలపడుకబడినట్లును, [illegible] కన్పించినప్పటికిని మొత్తముమీద నగరము శత్రువుల వలన నాశనము చేయబడినట్లుగాని, క్షామ భూకంపమువంటి యేదేని ప్రకృతిసంభూతమైన ఉత్పాతముచే పాడుబడినట్లుగాని చిహ్నము లేవియు గానరావు. ప్రధాన వీథులు విశాలములుగను, స్నిగ్ధములుగను కనబడుచున్నవి. నగరములో వీథులకిరువైపుల మురుగునీటికొరకు మొరీకాలువలు చక్కగా తీర్చబడినట్లు నిర్మింపబడియున్నవి. వీథులకిరుప్రక్కలను బారులుదీరియున్న కట్టడములను జూచినచో ఆనగరపాలకులు నగరసౌందర్యము చెడకుండునట్లు నిర్మాణముల విషయమున తమ అధికారమును వినియోగించుచుండిరని తేటపడగలదు.

ఎక్కడగాని భవనములు, వీథులనాక్రమించినట్లు గానరాదు. ఆకాలమునందలి తక్కిన దేశములలో నెక్కడను పూర్వము మొహెంజోదారోలోవలె [illegible] పట్టణనాగరికతగాని, ప్రాసాద[illegible]గాని కానరావు. [illegible] ఉపయోగించుకొనుచుండిన చిన్నచిన్న యిండ్లు బారులుతీర్చి నిర్మితములైయున్నవి. జనులుపయోగించుకొనుటకు వీలగు బావులు, జలధారలుగలవు. మొహెంజోదారోయందు రెండుభవనములు ఒకదానిప్రక్కనొకటి కట్టించబడినపుడు ఆ రెంటికిని మధ్య ఒకటే గోడగాక రెండు వేర్వేరుగోడలు కట్టించబడుచుండెను. ఈ రెండుగోడలకును మధ్య కొంత ఖాళీస్థలముంచబడుచుండెను. ఇందుచే యిరుగుపొరుగువారికి యింటిహద్దుల విషయమై వివాదములు జనించుటయు, అందుపై న్యాయస్థానములకెక్కుటయు జరుగకుండ నగరపాలకులెట్లు జాగ్రత్తవహించుచుండిరో తెలియగలదు. భవనముల వెలుపలిగోడలు మొదటినుండియు ఒకటేవిధముగ మార్పునందకయుండెనుకాని లోపలి నిర్మాణములుమాత్రం అప్పుడప్పుడు మార్పులనుభవించుచునేయుండెను. అయితే నొకలోపమేమన, నగరమునందలి కట్టడములన్నియు ఒకతీరుననేయున్నవి. ఇది కంటికింపుగాక విసుగుజనింపజేయుననుట వాస్తవము. శిల్పమునందు హంగులతక్కువ.

ఈనగరమున [illegible]

[illegible]దమైన ఆరామ మొకటి కనుపించును. ఆయారామమునందు ౧౦౮ అడుగుల పొడవును ౨౪ అడుగుల వెడల్పును గల తటాకము గలదు. ఆతటాకమునకు మెట్లున్నవి. తటాకనిర్మాణమునందు ఉపయోగించబడిన సిమెంటుగచ్చు ప్రాచీన బాబిలోనియా నాగరికతయందుగాని, ప్రాచీన రోమక నాగరికతయందుగాని కనుపించదు. తటాకమునకు ఉపరిభాగమున నాలుగువైపులను గదులు కట్టబడియున్నవి. తటాకములోని నీటి వెళ్ళపోయుటకొక పెద్దకాలువ భూమిలోగుండ త్రవ్వబడియున్నది. ఇదిగాక వేడినీటి స్నానములకు గదులుకూడ అందుగలవు. ఈగదులు రెండంతస్థులుగల యిండ్లు. ఇదిగాక మురుగుదొడ్లున్నట్లుగూడ నిదర్శనములు కన్పించును. దొడ్లలో పసులు నిత్య[illegible]గుటకై నీటితొట్లు కట్టించబడినవి. మొహెంజోదారోలో నూటికిపైగా బావులుగలవు. ఇందు కొన్నిబావులనుండి నీటిని అందజేయు కాలువలేర్పరచబడినవి. ఒకబావిచుట్టును పాత్రలు మొదలైనవి దొరలకుండ పెట్టుకొనుటకై చిన్నచిన్న కుదుళ్ళేర్పరచబడినవి. మొహెంజోదారో నగరమందలి భవనములు వేర్వేరు కాలములలో మార్పుచేయుచు కనీసము ఏడుమారులు పూర్తిగా కట్టబడినట్లు గోడల నిర్మాణమును జూచి తెలిసికొనవచ్చును.

ఈ గోడలు మొదలైనవానిని కట్టుటకుపయోగించబడిన యిటుకలు నాల్గు శ్రేష్ఠములైనవి. ఇటుకలనంత శ్రేష్ఠముగా కాల్చుటకు మొహెంజోదారో జనులకు ఆరోజులలో సాధ్యమైనట్లు యిందుచే యూహింపదగుచున్నది. అయిదువేల యేండ్లు గతించిన తర్వాత యిప్పుడు ఆయిటుకలు యింకను క్రొత్తవిగ కనబడుచున్నవి. కోణములు తేలవలసిన గోడలకు చతురస్రములగు నిటుకలను, వలయము లేర్పడవలసిన గోడలకు వలయాకారములగు నిటుకలను తయారుచేయబడెడివి. గోడలను కట్టునప్పుడు చదును చేయుటకుపయోగించు యంత్రములు ఆకాలమునను[illegible]డినట్లు తెలియుచున్నది. వంపుగల పెంకులతో నిర్మింపబడిన తూము ఒకటిగలదు. దేవాలయములుగాని, మఠములుగాని, యితర ప్రార్థనాస్థలములుగాని యెచటను కన్పించలేదు. ఒక్కభవనమునందుమాత్రము మానవుని శిలావిగ్రహమొకటి కనబడినది. కొన్నియిటుకలపై మనుష్యులయొక్కయు పశువులయొక్కయు పాదచిహ్నములుగలవు.

(రెండవపేజీ చూడుడు)

ప్రభువుగారి రజతోత్సవము

(ప్రజలకు వరదానము)

మహోదయావంతులును, మహోత్కృష్టావంతులునునగు మన ప్రభువుగారి మంగళప్రదమగు రజతోత్సవసందర్భమున ప్రజల నైసర్గిక హక్కులకు భంగకరములని తలంపబడుచున్న నియమములను తొలగించుట ఘనకార్యముగాను, స్మరణీయముగాను ఉండగలదని పోయిన వారపు వ్యాసములో సూచించియుంటిని. అట్టిదాని వివరములు ఈ వ్యాసమున చూపుట నా యుద్దేశ్యము.

ఈ సూచన చేయుటలో నా యాశయము ప్రజల కోరికల ప్రభుత్వము వారిదృష్టికి తెచ్చుటయే కాని మరేదియు కాదు. నిజాం రాష్ట్రములోని ప్రజలు తమ ప్రభువును నిరుపమానమగు భక్తి విశ్వాసములతో గర్వపూరితులగుచున్నారు. సంగతియేమనగా, విద్యాభివృద్ధివలనను, ప్రపంచవిజ్ఞానము రాష్ట్రములో మూలమూలలవరకు వ్యాపించుటవలనను నాగరిక రాష్ట్రములోని ప్రజలకుగల హక్కులు ఫలానివన్ని మనవారికి కూడ తెలియుచున్నది. ప్రపంచమంతటను ప్రజలవని చాటబడుచున్న హక్కులు మనకు వేలవుండకూడదు? అని మనవారు తమ్ముతాము ప్రశ్నించుకొని, కన్నతండ్రివంటి వాడగు ప్రభువును ఈ సందర్భమున అట్టి హక్కులను ప్రసాదించవలసినదనియు, ఇదివరకు ప్రభుత్వమువారు జారీచేసిన నియమావళులను ఈ పవిత్ర సందర్భమున రద్దుచేయించి, జనుల మానసము లందలి పరితాపమును పాపుమని నిజాంరాష్ట్ర ప్రజలు ప్రార్థించుచున్నారు. అట్టి కోరిక నంగీకరించుట నా యభిప్రాయమున అత్యుత్తమ రాజనీతియగును. ఏ ప్రభుత్వమైనను ప్రజలను నమ్మవలయును. "నమ్మకము చూపినచో నమ్మకము లభించును" [True the- [illegible]] అనునీతిని ప్రపంచములోని పాలకులు పాలితులు అందరును ముఖ్యసూత్రముగా జ్ఞప్తియందుంచుకొనుచున్నారు. "నమ్మకములేని నాయకునకు సుఖము లేదు" అని పాశ్చాత్య నీతి [illegible] కలదు. ఉత్తమమగు శాంతిసూత్రములకు విరుద్ధముగా సంచరించువానిని ప్రభుత్వమువారు కఠినముగా దండించి, ఇతరులకు ఉదాహరణమును స్థాపించవ

మొహంజొదారో కథలు

ఆ హారప్ప నగరమును గూర్చిన కొన్ని విశేషములను గమనింతము. ఈ నగరమువైభవ్యము ననిలువయుంచుకొను భవనమొకటి కనిపించినది. పనివారల ఇండ్లను గోడలందు మరికొన్ని నిర్మాణములుగలవు. కోశభవనములని చెప్పదగినవి యెందును లేవు. ఇండ్లన్నియు దాదాపు ఒకవిధముగ నేయుండెను. ఇటుకలనుగురించి వేదములలో ప్రామాణ్యముగ నెక్కడను లేదు. ప్రాచీనమైన యొక సంహితలో మాత్రమే యిటుకలుండవలసిన ప్రమాణము చెప్పబడియున్నది. మహెంజొదారో, హారప్పలయందలి యిటుకలు యెంచుమించుగ నిదే పరిమాణముగలిగియున్నవి. ఇటువంటి యిటుకలు మరల పూర్వ, గుప్తయుగములలో కనబడవు. కొన్ని చదరంగమును బోలిన చిత్రములుగల యిటుకలు కాన్పించినవి. ఐదువేల సంవత్సరముల క్రిందటి నాగరికత యింతటి మహోన్నతమైయుండెను. అప్పటినుండి చారిత్రిక యుగమునకు సంబంధమును కలుపు నిదర్శనములు నింకను కనిపెట్టవలసియున్నది.

లసినదే! కాని మంచివానికి చెడ్డవారికి అందరికిని కలసి ఒకే విధముగ బాధాకరమగు నియమములు ఏర్పడినచో అవి చిక్కులు కలిగించును. దుర్బలులగువారి కనుమానము కలిగించును. మనసులో ననుమానము చిరకాలం బాధించినచో అదిని రాశకు కావాసగును. తప్పుమార్గములకు త్రిప్పవచ్చును. భయంకరములు పూర్వకాలపు చరిత్రలలో మన పాఠశాలలలో బాలబాలికలు ప్రతిదినము చదువుచున్నారు. ప్రభుత్వ కళాశాలలలోను సమర్థులగు చరిత్రోపన్యాసకులు ఈ తత్వము ప్రతిదినము స్పష్టముగ బోధించుచు వాని ఫలితముల కంఠస్థము చేయించుచున్నారు. కనుక గ్రంథముల ద్వారా బోధించునీతులకును, అనుదిన జీవితమందలి చర్యకును వారు పెద్దవారైనపిదప పోలిక చూచుకొనకయుండజాలరు. . . . కనుక ప్రజలందు సద్భావము నెలకొను ప్రయత్నములు, సందర్భోచితముగా జరుపుట చాలా ఉత్తమపద్ధతియని నా వినయపూర్వకమగు సూచన.

ప్రజల నైసర్గిక హక్కులకు భిన్నముగా నున్న నియమములు అవ విమర్శకులు చెప్పువానిలో యీ క్రిందివి చేరియున్నవి.

౧. భూస్థిపోతకాలనియమావళి

ఇది ౧౩౩౮ ఫసలీలో జారీఅయినది. దీనిని రద్దుచేయుట అవసరమని ప్రజలు అనేకసంఖ్యలో సభలందును, సుహాళ్ల [పంథువిజ్ఞాపనల]విన్నపించుకొనియుండిరి. కాని ఫలితములు కలుగలేదు. దీని తరువాతది.

౨. మతసంబంధమగు ఊరేగింపు

అనుదానినిగూర్చిన నియమావళి ౧౩౩౯ ఫసలీలో అమలులో పెట్టబడినది దీనివలనకూడ జనులు తమ మతకార్యములు జరుపుకొనుటలో నిర్బంధములు కలిగినవని చెప్పుకొనుచున్నారు. ఆ విషయమున అభియోగములుకూడ ఏర్పడినవి. దీనిపిమ్మట

బహిరంగసభల నియమావళి

ఇది ౧౩౩౯ నిషాంగ గష్తీద్వారా అస్తిత్వము నకువచ్చినది. దీనినిగూర్చి ప్రజలు మొరపెట్టుకొనుచునేయున్నారు. దాని వివరములు అనవసరము. కాని ఒకసంగతి చెప్పవలసియున్నది- మహాఘనత వహించిన మన ప్రభువుగారి యాజ్ఞలపాలించుచున్న హైకోర్టువారే ఒక అభియోగములో సభలలో ప్రసంగించు స్వాతంత్ర్యము నిజాంరాష్ట్రపు ప్రతిపౌరునకు జన్మహక్కని తీర్మానించినారు. ఒకప్రక్కన హైకోర్టువారు ఇది ప్రజల హక్కని తీర్మానించ వేరొకప్రక్కన నిట్టినియమములుండుట ప్రభుత్వమువారాలోచించదగినయంశము- దీనియనంతరము

పత్రికలయందలి శాసనము

ఈ విషయమున క్రొత్త నియమములవలన కలుగుచున్న యిబ్బందులవిచారించుటకు ప్రభుత్వము వారు యింతకుముందే కమిటీ ఏర్పరచినారని తెలియుచున్నది. ఈ నియమములలో తగినంత మంచిమార్పులు కలుగుట చాల అవసరము. శాంతి నెలకొల్పుటకు మాప్పుపత్రికలను చేయుటకు ప్రభుత్వమువారు సర్వదా సంసిద్ధులై యేయున్నారు. మన ప్రభుత్వం వారి యుదార రాజనీతివలననే బ్రిటిషు హిందూ దేశములోవంటి మతకలవరములు లేక మనరాష్ట్రవాసులు సుఖముగానున్నారు. ఈ నిబంధనలు మతస్వాతంత్ర్యమునకు భంగము కలిగించకుండు విధమున సవరింపబడవలయునని ప్రజల కోరిక. తరువాతనుండేది

౫. అఖాడాందీనియమములు

దీనినికూడ జనులు, భయంకరముగా దలచుచున్నారు. ఈ నియమములకు మొహర్రముపర్వ

ర్వము కారణమై ప్రకటించినదో, అట్టివారిని వారి దోషమునకు శిక్షించుట అత్యవసరము కాని. వ్యాయామశాలలు పెట్టుకొనుటయే కష్టమగు విధముగ నీనియమములున్నవని జనులనుకొనుచున్నారు. పాఠశాలలస్థాపించుకొనుటకు ప్రభుత్వమువారి సెలవుడుండవలయునను నిర్బంధమెట్టిదో వ్యాయామశాలలు పెట్టుకొనుటకు ప్రభుత్వాంగీకారము అవసరమనుటయు నట్టిదేయని ప్రజలమతము: నియమముల నుల్లంఘించినవారికి ఖైదు, జుర్మానాలతోకూడ విధింపబడినందున ఈ నియమములు పాఠశాలలు నియమములకంటెను కఠినమైనవని స్ఫురించుచున్నది.

ఎట్లయినను నేకే జనులమానసములందాందోళన అనుమానములకు తావిచ్చుచున్న యీ నియమావళీపంచకమును, తొలగించునచో నిజాంరాష్ట్రములోని కోటికిమించిన ప్రజాసమూహము సంతుష్టిచెంది దయాసాగరులగు తమ ప్రభువుగారి యాయురారోగ్యైశ్వర్యాభివృద్ధికై రాత్రిందినములు ప్రార్థించదరు!

గ్రామములలో వడ్డీవ్యాపారము

గ్రామములలో వడ్డీవ్యాపారముచేయు వర్తకులు రైతుల పైయొక్క వడ్డీలువిధించువారిని అప్పులలోనుండి తేరు రాకుండచేయుచు వారి ఆర్థిక స్వాతంత్ర్యమును కూడ పాడుగొట్టుచుండుటచే వడ్డీని ఒక పరిమితి ఏర్పరచుటయు, వడ్డీ వ్యాపారమునకు అప్పుదీసికొన్నవారిని రక్షించు హక్కు లీయవలసియున్నను ప్రిటిషిండియాలోని పలురాష్ట్రములు సంయుక్త పరగణాలును చేసినశాసనముల ననుసరించుచు హైదరాబాదులో కూడ శాసనము స్థాపించుట్లు వ్రాసినది. ఈ విషయము హైదరాబాదు జనులకు చాలాముఖ్యమైనది. ప్రభుత్వమువారు గ్రామములలో ఘోరముగా నుండు వడ్డీల ననుసరించి ఋణములకు ఆర్థికాందోళనయుచేయు పూర్తిగా నిర్బంధించినట్లు ఒకమారు దేండ్లక్రిందట తెలుపబడియుండెను. అవి బంధనలకు అనేక కారణములతో పలువురు ఆక్షేపించినట్లు మొదట తెల్పబడియుండెను. హైద్రాబాదు మాదిరిగా గ్రామములలో నవ రాష్ట్రియప్రభుత్వము లేక యాముల వలదంచిరుపద్ధతిననుసరించి వ్యవసాయదారులను వడ్డీవ్యాపారముల బారినుండి తప్పించుటకు శాసనము చేయవలెనని, అప్పు సమయమునందు వ్యవసాయదారులకు అవసరమగు ఋణము దొరకకుండుట సంభవించకుండునట్లు జాగ్రత్త తోరచించవలెననియు మా అభిప్రాయము.

ప్రకటన

ఆంధ్రజ్యోతిషాలయము

౧ [illegible] లభించునటు కాని వివాహ పత్రికలు చెల్లించవలెను. ౩ మీయొక్క హస్తరేఖలు కాగితము పై ముద్రించి ఆ అరచేతిముద్రలు సరిగా నుండునట్లు పంపినయెడల ప్రశ్నకు తగు సమాధానము నిచ్చెదను. జాతకము పంపినయెడల జాతకుని యొక్క ౧౨ భావఫలములు అనగా జాతకుని యొక్క దూషణభూషణములు ఆయుర్భాగ్యములు, ధనసంపాదన, సోదరసోదరీవృద్ధి మాతాపితృ సౌఖ్యములు, కళత్రసౌఖ్యము, సంతానము, జీవనము, ఉద్యోగము మొదలగు ౧౨ ఫలములు శాస్త్ర ప్రమాణముతో [illegible] తిథి వార నక్షత్ర సంవత్సరములు పూర్తిగా జాతకము లగ్నస్పుట, గ్రహస్పుట, భావస్పుటములు చేసి భవిష్యత్ ఫలములను శాస్త్ర ప్రమాణములతో [illegible]

ఆకెళ్ల వేంకటశాస్త్రి

గోపాలపురం,
కొత్తపేట పోస్టు,
తూర్పుగోదావరి జిల్లా

జాబులు

మహమ్మదీయ సేవకసంఘము

(విద్యాభిమాని)

హైదరాబాదు నగరములోని ప్రత్తర్గిబజారునందు, "మెహబూబియా బాగు" అను వీధిలో నిమంస్థ పనిచేయుచున్నది. నిరాధారులగు మహమ్మదీయ బాలురను పోషించి వారికి సాధారణవిద్య, వృత్తివిద్య నేర్పి వారు పొట్టపోసికొనునట్లు సిద్ధపరచుట ఈ సంస్థయొక్క యుద్దేశము.

కార్యనిర్వాహక సంఘము

ఈ సంఘమునకు ప్రభుత్వమువారి సైనాన్సుశాఖ కార్యదర్శియగు నవాబు ఫఖరు ద్దౌలా బహద్దరు, ఈ సంఘాధ్యక్షుడు నవాబు జుల్ఫికర్ జంగు బహద్దరు దీవానుమాలువగైరా. ఇతరసభ్యులలో ఒకరు నిజాముకాలేజి ప్రొఫెసరు. ఓక సుప్రసిద్ధ - వకీలు షేఖహుస్సేను కోశాధికారియు, కార్యదర్శియు కొందరితర సభాసదులు గొప్పవారు. ఈ సంస్థ దీనినిర్వహణ మనవిధముగా చూచుట మనమహమ్మదీయ సోదరులలోగల ముఖ్య కర్తవ్యము. ప్రజాసంస్థలపై ప్రభుత్వము హిందువులలో నిట్టి సంస్థలు కలవు! అందుకు కారణము ఆలోచనీయము.

భోజనశాల, వసతిగృహము

ఈ సంస్థ ౧౯౩౬ ఫ. లో ౫ బాలురతో ఆరంభింపబడియుండెను. ఇప్పుడు ౬౦ బాలురుకలరు. వీరికి దివసమునకు మూడుసార్లు భోజనము, సాధారణముగు బట్టలు, శయనాగారములు ఏర్పాటుపబడియున్నవి.

వృత్తి విద్యాలయము

బాలురకొరకు ఈ పాఠశాల ౧౩౩౫ ఫ లో ప్రారంభింపబడియున్నది. ఇప్పుడు కుట్టుపని, సాబోనులు తయారు, మద్దెలగానము బాగుగా నేర్పబడుచున్నవి. కమ్మరిపనికూడ నేర్పుచున్నారు. ఇంతమంది బాలురు నేర్చుకొనుచున్నారు. ఈ పనులకు ప్రత్యేక స్థలములు, ఉపాధ్యాయులు కలరు. బాలురు సిద్ధముచేసిన వస్తువులు విక్రయశాల బకటిపేర్ల అంగడి బజారులోను, వేరొకటి నాంపల్లి పోస్టాఫీసు ఎదురుగా డాక్టరు యం. జి. నాయుడుగారి ఇంటియందును కలవు.

సామాన్యవిద్య

ఇది ప్రతిబాలునకు సంస్థారంభమైన నాటినుండియే నేర్పబడుచున్నది. ౪వ తరగతివరకు (సెకండుఫారము) చదువు చెప్పబడును. ఖురానుపఠనము మహమ్మదీయ మతవిద్య ప్రత్యేక శ్రద్ధతో నేర్పుచున్నారు. మహమ్మదీయ మతసంబంధమగు సాహిత్య పరీక్షలలో బాలురు ప్రతిసంవత్సరము కొందరుచేరి వుత్తీర్ణులగుచున్నారు.

గ్రంథాలయము, పఠనమందిరములు

రహమానియ పత్రిక, సహీఫా, మురిబాహి పత్రిక, మద్రాసు, స్టార్ (అలహాబాదు), అల్ హిలాల్, ఇత్యాది పత్రికలు, హాఫిజ్ కౌర్, మొదలగునవి వచ్చుచున్నవి ఉర్దు, అరబి, పారసీ, ఇంగ్లీషు గ్రంథములు మొత్తము సంఖ్య (౧౫౦౦)

ఉపన్యాససభలు

ప్రతిశుక్రవారము మత, నైతిక, సాంఘిక విషయముల గూర్చి ఉపన్యాసములు జరుగుచుండును.

సంఘసేవ

౧౩౩౮ సం లో ప్లేగువ్యాధి వచ్చినప్పుడు బాలంటీరుల ద్వారా, ఔషధములు, ఆహారము, వైద్యసహాయము, ప్రచారము మొదలగునవి దాదాపు ౧౫౦౦ రోగులకు చేయబడినవి. సుమారు ౩౦౦ మరణించినవారికి ఈ సంఘముపక్ష మున అంత్య సంస్కారము చేయబడినది. ప్రతిసంవత్సరము ఈ దుగాహ ప్రదేశములలో నమాజుచేయుసమయమున నమాజుచేయువారి సామానులను ఎవరు ఎత్తుకొని పోకుండునట్లు కాపలా ప్రయత్నము ఈ సంఘముపక్షమున చేయబడుచున్నది. ఈ సేవ అంత ప్రత్యేకముగా చెప్పకొనదగినదా? అంతగొప్ప ప్రయత్నము అవసరమా యని ఆశ్చర్యమొందనవసరములేదు. మహమ్మదీయులలో పండుగసమయమున నమాజుకు వచ్చు వేలకొలదిజనులలో సామానులు లేనివారుండరు అన్నిజోళ్లు సామానులు కొన్ని చాలవెలగలవికూడ నుండును. విడిచిన సామానులు సర్వ్యమూడగా, ఇది ఏసమయమునకొని వాటిని దొంగిలించుకొని పరారిచిత్తగించు చోరమహాశయులు మనసు గదమున, కొదవలేదు! కనుక ఈసేవ మహమ్మదీయులలో పండుగసమయ సందర్భములందు సామాన్యమైనది!!

అసత్యవార్తా ఖండనము

శ్రీ గోలకొండపత్రికా సంపాదకుల సన్నిధికి,

అయ్యా?

గోలకొండపత్రిక సంపుటము ౧౦ సంచిక ౧౩ (వి కృతి కార్తీక బహుళ...తో సంతృప్తి.) లింగారావుగారి వివాహము, బొద్దులూరి సంతృప్తికరమగు వివాహము) అనుపేరి క్రింద ప్రాయబడినలింగారావు రాధమ్మలవివాహవార్త చూచి చాలా ఆశ్చర్యముకలిగినది. ఈ విశేషము మానాన్న పారంపర్యము — వచ్చుచున్న పేరి వి పిటగలపదలచి మాకు హితులగుకొందరి దుష్టులు ప్రోత్సాహముచే యీ విధమైన కల్పితవివాహ వర్తమానము వ్రాసెను. లింగారావు నాయనమామ. నొప్పునిజమైనకంగతులు వెల్లడించుటనావిధియగుటచే తమసన్నిధికి ప్రకటనార్థమై యీ క్రిందిసంగతులు వ్రాయుచున్నాను.

లింగారావుగారి పిమాయకు: నేను అతనిని కొనుగంటిబుచ్చయ్యగారి యెల్లాపురం గ్రామమునకు దత్తపుత్రుని గా ఇచ్చియున్నాను. బుచ్చయ్యగారిమరణానంతరము వారి ఆస్తి రావులు ఆదివిధ దత్తపుత్రుడను ప్రాకమాసమైన; లింగారావుగారు దెందినవి. వంశవృక్షము యీ క్రింద వ్రాయుచున్నాను!

- అంతయ్య
  - లక్ష్మారావు
    - నారాయణరావు
  - నర్సింగరావు
    - హనుమంతరావు
      - కూతురు రాధమ్మ
    - వెంకటనారాయణరావు
    - రంగోపాలరావు
    - లక్ష్మారావు
  - బుచ్చయ్య
    - దత్తపుత్రుడు లింగారావు
  - లింగారావు
    - రాజేశ్వ

పైన వ్రాయబడిన వంశవృక్షమును చూచిన తనుపరి లింగారావుకు రాధమ్మ ఏమికావలెనో తెలియగలదు. రాధమ్మ లింగారావుపినతండ్రియైన నర్సింగరావుగారి కుమారుడైన హనుమంతరావుగారికూతురు ఈవిధముగ ,,రాధమ్మ లింగారావుగారికి?? అన్నబిడ్డ అనగా కూతురు కావలయును. ఇట్టి సందర్భములో వీరలిద్దరికి వివాహము జరిగినదనిన చో కించిత్తుజ్ఞానము కలిగిన యేమానవుడైనను విశ్వసింపజాలము. అవివాహము కేవలము బద్ధము. శాస్త్రరీత్యా లోకాచారముననుసంబంధింపని స్త్రీపురుషులకు అంద్రదేశమందలివర్ణములతో వివాహము జరుగబోదు. ప్రపంచమందున్నయేజాతియైనను ఇట్టి వివాహమును సమ్మతించదు తమవంటి పత్రికాధిపతులు ఇట్టి అశాస్త్రీయమైన వివాహములను సమర్థించుట. పత్రికలవల్లనే దేశమందున్న నైతికధర్మము పూర్తిగా యడుగంటినమానవులు పశుప్రాయులై పిచ్చలవిడిగా చరించగలరు. యీవివాహము జరుగలేదు. యెల్లాపురంలో వెంకటేశ్వరాలయమేలేదు లింగారావునకు శాస్త్రీయమైనవివాహము ఫాల్గుణ బ. ౫న సరియైన చ. ౧౦ తారీఖున గుడిగోటి కిష్టారావుగారి కూతురుయగు నరసమ్మతోయితో జరిగెను. గతకొద్దికాలములో నే ముందుగా రెండుమాసములకే యీ స్త్రీమరణించిన యొక్క దుఃఖమును మొరుగని యుట్టివివాహము జరిగినదనినచో యెవరును నమ్మజాలరు.

ఈవిషయములు నైతికధర్మమునకు సంబాధించినవి. కావున తమరు దయగలవారలై విజ్ఞాపనమును మీపత్రికలో ప్రకటించగలరని మరియు ప్రార్థించుచున్నాను

ఇట్లు
చెన్నమనేని రాంరావు

భావకవిత్వ మననేమి?

ఆధునికయుగమునందు భావకవిత్వమునేపదము తరచుగా వినబడుచున్నది. ఏకేభావకవిత్వమనగనేమి? భావకవి యెవరు? సాధారణమైన కవిత్వమునకు, ప్రత్యేక భావకవిత్వమునకు గల తారతమ్యమేమి? ఏభావకవియైన వివరములతో వంశయముతీసు బాపిన కృతజ్ఞుడను.

ఇట్లు
కొండపల్లి కనకయ్య

శరీర వ్యాయామము

పూర్వకాలపు దినోత్కటు మొదలగు వ్యాయామములను; క్రొత్తలు మా; డ్రిల్లును బాలురకు నేర్పుచున్నారు.

సంఘము వారి నిరీక్షయందు ఈవిషయమున పెద్ద చింతము లేవు. ఇటీవలవచ్చిన "అల్లా ఖాలనియమము" ల్ప కోరదము ఎక్కువ వివరముల నుంచవలసివచ్చినేది.

ధనవ్యయము

సంవత్సరమునకు సుమారు ౨౦ వేలరూపాయలు వ్యయమగుచున్నవి. దీనికిఆదాయము విరాళముల, నెలచందాలు మతసంబంధదాన ములు బాలురు సిద్ధముచేసినవస్తువుల వెలలరూపమునను, కుట్టుపనియొక్క కూలిరూపమునను, కొంతస్థిరమైన బాలురిచ్చు దమ్మాలవలనను వచ్చుచున్నది. వీనిలో ముఖ్యమైన ఆదాయము ప్రభుత్వమువారిచ్చునది సంవత్సరమునకు ఆరువేల రూపాయలు. ఎడబాటులేక విద్యాశాఖనుండి ముట్టుచుండవచ్చును.

నిర్వాహణము

ఇదిచక్కగానున్నది. మంత్రియు (స్థాపకుడు) మహంబు (లెక్కల అధికారి) అను విద్యార్థి చాలమంచిగాను, శ్రద్ధగాను పనిచేయుచుండెను. ఇప్పుడున్న యిల్లు బాడుగది, స్వంతగృహమునకై కాచీగూడెములో స్థలముకొన్నారట మొత్తముమీద ఏర్పాటులుబాగుగానున్నవి. ఇతరులకుమహమ్మదీయసోదరుల సేవాపరాయణత్వము ఆదర్శముగానుండ దగినది.

విరాళము

మనగవ్వాల మహారాజావారి గారిసంస్థకు తమకుమారితవివాహ సందర్భమున రు ౫౦౦ లు పంపిరి. ఔదార్యముతు సర్వమతసమభావమును వెల్లడించిరి. ఇట్టి హిందూమహమ్మదీయుల మతసహిష్ణుత్వమును కోరుచున్నాము!!

గోలకొండ సబ్బులు

GOLCONDA SOAPS

నీవిపుడు సాధారణముగా యిచ్చువెలకంటె తక్కువవెలకు మంచి టాయిలెటుసబ్బులును, వాషింగుసబ్బులును దొరకును.

గొప్ప ఫ్యాక్టరీలలో తయారుచేయబడిన గోలకొండసబ్బులలో మీరిచ్చువెలకు తగినంత విలువయున్నది. మీరు యెప్పుడుగాని కోరినంతగొప్ప గుణములున్నగలవు.

మీకాడీలరును, చందనము, రోజా, లావెండరును టర్కిష్‌బాత్, వాషింగుసబ్బులలో గోలకొండ సబ్బును చూపవలసినదని కోరుము. నీవిచ్చువెలకు నీకెటువంటిసరకుదొరకునో అప్పుడుచూడుము.

గోలకొండ టాయిలెటు వాషింగుసబ్బులు

హైదరాబాదు సబ్బుకార్ఖానాలో చేయబడినవి

పూర్తిగాస్వదేశీ

బొంబాయిరాజ ధానికిసంబంధించు	కోహినూర్ ఏజన్సీస్, సేమ్యుయల్ స్ట్రీటు, బొంబాయి

సుప్రసిద్ధపండితుని అభిప్రాయము

జిల్లాలవార్తలు

ఆలంపూరు క్యాతూరులలో అభివృద్ధికి ఏర్పాట్లు

అవ్వల్ తాలూకుదారు గారి ద్వారా ఫలితములు

ఇటీవల ..... రాయచూరు జిల్లా అవ్వల్ తాలూకుదారుగారు ఆలంపూరు కోర్టుమీద దయచేసిరి. ఆసందర్భమున ఆలంపూరు బస్తీయొక్క అభివృద్ధినిగురించి చాలముచ్చటించియుండిరి. [illegible]

[illegible]

... Modern Village ... [illegible]

[illegible]

ఇంటికి ఒక అణాల చందావసూలు

ఖమ్మంమెట్టు హరిజనవిద్యకు ఉపాయము

(ఒకవిలేఖరి)

ఖమ్మంమెట్టు ..-౯-౧౯౪౪

ఖమ్మంమెట్టునందలి హరిజనపాఠశాలను యూరోదావ ... తనిఖీచేసిరి. ... పాఠశాల ... హరిజనులందరు వారితో ఇద్దరుసంతుష్టును వినియమింపుటకు ... [illegible]

ఇంతలో పాఠశాల ... [illegible] ... హరిజనులు ప్రతిఇంటికి ఒక అణా చందా ... [illegible]

ఇంతలో ... హరిజనులు ... [illegible]

శయనైకాదశీ మహోత్సవము

(ఒకవిలేఖరి)

సిద్దిపేట; ౯-౧౦-౧౯౪౪

ఇచ్చట ... శివభక్త ... సమాజము వారు ... మహోత్సవములు ... [illegible]

కార్యక్రమములు

౧. శుక్రవారము ఉదయము ... గంటలనుండి అఖండ ... [illegible]

౨. శనివారము రాత్రి మహోత్సవము ... [illegible]

౩ ఆదివారము ... [illegible] ... ఉత్సవము ముగింపబడినది.

[illegible]

వైశ్యవితంతు వివాహము

ప ఘుపు శెదరింపులు

(ఒకవిలేఖరి)

జోగిపేట ౯-౧౦-౧౯౪౪

వైశ్యస్త్రీ పునర్వివాహము

[illegible]

[illegible]

శ్రీజోగినాథ గ్రంథనిలయము

[illegible]

స్థానిక మాధ్యమిక పాఠశాల పరిస్థితి

ఇచట ౧౯౪౪ ... [illegible]

[illegible]

[illegible]

శ్రీశివభక్త సమాజమండలి

(ఒకవిలేఖరి)

[illegible] ..-౧౦-౧౯౪౪

[illegible]

స్థానిక వార్తలు

నిజాం రైల్వేలవలని ఆదాయము

గడచిన వారములలో నిజాం రైల్వేలవలని ఆదాయము నుగూర్చి ఏజంటువారి నుండి ప్రకటనశాఖద్వారా తెలిపిన అంకెలవివరములు క్రిందయొసంగబడుచున్నవి:—

౩౦ ఏప్రిలు ౧౯౩౫తో అంతమగు ౧౦వారములో ప్రయాణీకులబండ్లవలన రూ ౧౯౩౯౯౦లును, సామానుబండ్లవలన రూ ౪౭౦౧౫౭౯లును, కలిసి మొత్తము రూ ౬౧౫౩౬లు ఆదాయమువచ్చినది. గతసంవత్సరము ఏప్రిలు నెలలో యిదేకాలమునకు సరిపోవుకాలములో ప్రయాణీకులబండ్లవలన రూ ౧౯౩౩౪౩లును, సామానుబండ్లవలన రూ ౪౩౯౫౦౧లును కలిసి మొత్తము రూ ౬౭౩౭౪౫లు ఆదాయము.

౧౦మే ౧౯౩౫తో అంతమగు ౧౧వారములో ప్రయాణీకులబండ్లవలన రూ ౧౦౧౧౯౫లును, సామానుబండ్లవలన రూ ౪౭౫౧౩లును వచ్చినవి. పూర్వసంవత్సర మిదేకాలమునకు సరిపోవుకాలములో రూ ౧౯౩౧౧౧లు ప్రయాణీకులబండ్లవలనను, రూ ౪౪౫౩౪లు సామానులవలనను వచ్చియుండెను. అనగా యీవారములో చెప్పబడినవారములో ౧౯౩౫వ సంవత్సరమునకు రూ ౬౫౭౦౩౧లు మొత్తము రైల్వేలవలన ఆదాయము అయియుండెను. దీనికి పూర్వసంవత్సరము మొత్తము రూ ౬౩౫౦౩౩లు.

౧౭ మే ౧౯౩౫తో అంతమగు౧౨వారములో ప్రయాణీకుల రైలుబండ్లవలన రూ ౧౦౯౧౪౯లును, సామానులబండ్లవలన రూ ౪౧౩౬౬౫లును, కలిసి మొత్తము రూ ౬౫౯౩౯లు ఆదాయము వచ్చినది. గతసంవత్సరమిదేకాలమునకు సరిపోవుకాలములో ప్రయాణీకుల రైళ్లవలన రూ ౧౦౪౯౧౩లును, సామానుల రైళ్లవలన రూ ౪౯౨౬౬౯లును కలిసి మొత్తము రూ ౬౬౩౧౬లు వచ్చియుండెను.

౩౧మే ౧౯౩౫తో అంతమగు౧౩వారములో ప్రయాణీకులబండ్లవలన రూ ౧౩౪౦౬లును, సామానుబండ్లవలన రూ ౧౫౨౯లును కలిసి మొత్తము రూ ౬౯౦౧౩లు ఆదాయము. పూర్వసంవత్సరము యిదేకాలములో ప్రయాణీకుల బండ్లవలన రూ ౧౩౪౭౩౯లును, సామానులబండ్లవలన రూ ౪౯౧౫లును కలిసి మొత్తము ౬౧౧౬౯లు ఆదాయము.

౧౦జూను ౧౯౩౫తో అంతమగు ౧౪వారములో ప్రయాణీకులబండ్లవలన రూ ౧౦౯౫౩లును, సామానుబండ్లవలన రూ ౪౭౯౧౩౫లును, కలిసి మొత్తము రూ ౯౯౧౬౫లు ఆదాయము. ఇదేకాలమున గతసంవత్సరము ప్రయాణీకులవలన రూ ౧౩౯౫౯లును, సామానుల బండ్లవలన రూ ౪౯౧౫౧లును, కలిసి మొత్తము రూ ౬౫౯౧౯లు ఆదాయము వచ్చియుండెను.

మహారాజ బహాదరుగారు చేసిన విందు

౧౫ శుక్రవారము ౧౯౩౫న నాడు మహారాజసర్ కిషన్ ప్రసాదుబహాదరుగారు ఒక విందుచేసిరి. విందునకుపిలిచిన అతిథులందరికి దేశాలు వేయించి శృంగారముగా అలంకరింపజేసిరి. ఖరీమృదంగముల వాద్యములు కర్ణానందము జేయుచుండ మహారాజాబహాదరుగారు అతిథులనుప్రేమతోనివచ్చి ఉచితాసనాసీనులజేయుచుండిరి. అతిథులలో మంత్రివర్గసభ్యులును, పురపాలక సంఘముయొక్క కార్యదర్శులు, సభ్యులును, గణికులును, సాహుకారులునుగూడనుండిరి. ఈవిందులోవచ్చినవారికి చాల రుచికరమైనపదార్థములు అందజేయబడెనట.

ఆర్థాపురమును విశాలముచేయుట

నాందేడునుండి ౧౦మైళ్లదూరమునయున్న ఆర్థాపురము గతసంవత్సరమునుండి విశాలముగాచేయబడుచున్నది పని ఈ సంవత్సరము పూర్తి అయినది.

ఈపురములో ౧౦౦గృహములు, ౪౦౦౦ మనుజులుండ నీటి ఆరోగ్యము, శృంగారము, వ్యవసాయము, సహకార సంఘము — ఏ శాఖలకు విస్తరింపజేయుటకొరకుయొక్క ఉద్యోగులు ఒకకమిటీయేర్పాటుచేసినారు.

మల్లాపురము విశాలముచేయుటకు మంజూరి

[illegible]

ఉస్మానియావిశ్వవిద్యాలయ విద్యార్థిసంఘము

సాంవత్సరికపు ఎన్నికలు

౧౫ శుక్రవారం ౧౯౩౫ న నాడు ఉదయము ౧౦ గంటలవేళ ఉస్మానియా విశ్వవిద్యాలయమునందు ఒక ప్రొఫెసరుగారు సహీదాద్రమీమాజ్ఞారిగారి సమక్షములో ఉస్మానియావిశ్వవిద్యాలయ విద్యార్థిసంఘ మంత్రివర్గముల యెన్నికల ఫలితములు వెల్లడిచేయబడెను. ఎన్నికల పని జరిగెను. ప్రతిసంవత్సరము వాడుక ప్రకారము సభ్యులను నిలువబెట్టిరి. దూరదూరము నుండి విద్యార్థులు వచ్చియుండిరి. అందరును ఫలితములకొరకై ఆతురతతో చూచుచుండిరి. ౧౫ ఘంటలవేళ యీక్రిందిఫలితములు తెలియజేయబడినవి:—

అధ్యక్షుడు: అబ్దుల్ ఖైర్ కు ౪౧౫ వోట్లు; శంకర్ జీకి ౩౩౩ వోట్లు.

కార్యదర్శి: దామోదరు రెడ్డికి ౪౭౯ వోట్లు; అబ్దుల్ అజీజ్ ఖాన్ కు ౨౫౩ వోట్లు.

కోశాధ్యక్షుడు: నరసింహారావుకు ౪౫౩ వోట్లు; మహమ్మదు హైదర్ కు ౧౫౩ వోట్లు.

పుస్తకముఇచ్చువారు: అబుల్ ఖైర్ సిద్దిఖీకి ౪౪౩ వోట్లు; అలీఖాన్ ఖాన్ కు ౧౫౩ వోట్లు.

క్వెట్టా భూకంప నిధికి హైదరాబాదు విరాళములు

రఘునాథమల్లు బ్యాంకరుగారు హైదరాబాదు భూకంప నిధికి క్వెట్టాభూకంపనిధికొరకు తమచేసిన రూ ౧౦౦౦ లను వైస్రాయిగారికి పంపించినారు. స్త్రీల సంఘమునుండి ఇదివరకు పంపిన మొత్తము అంతయు౧౦౦౦ రూపాయలు.

కలెక్షను కమిటీవారు తమచేసిన ౧౦౦౦ రూపాయలను వాల్తేరు రఘునాథమల్ చెంగయ్యగారు వైస్రాయిగారి క్వెట్టాభూకంపనిధికి పంపించిరి.

ఆంధ్రబాలికా పాఠశాల కార్యదర్శినిగారు జి. మాధవయ్యగారు యిట్లు ప్రకటించుచున్నారు.

శ్రీ. శ్రీ. గద్వాల మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ గారి ద్వితీయపుత్రిక యగు శ్రీమతి రాణి లక్ష్మీదేవమ్మ గారి శుభవివాహ మహోత్సవసందర్భమున మా పాఠశాలకు ౫౦ రూపాయలు దయచేసి స్త్రీ విద్యాభివృద్ధికి తోడ్పడినవారయిరి. కాబట్టి వీరికి మాకృతజ్ఞతను వెల్లడిపరచుచు, శ్రీమహారాణిగారి దాతృత్వగుణమునకు కృతజ్ఞతాభివందనములు చెల్లించుచు శ్రీమహారాణిగారికిని, దంపతులకును, ఆయురారోగ్యైశ్వర్యములు గలుగగలందులకు భగవంతుని వేడుకొనుచున్నారము.

క్వెట్టాఫండు సహాయార్థము ప్రదర్శనము

ఈవిషయమునకై ౨౫వ తేదీనాడు రాత్రి ౯౪ గంటలకు హైదరాబాదుబాలభటులు జమ్రుదుమహాలు టాకీసులో ప్రదర్శన జరిపెదరు.

హరిజన వసతిగృహమును సరోజనీదేవి చూచుట

నగరములోని హరిజనవసతిగృహమును శ్రీమతిసరోజనీదేవిగారు పరిశీలించి పిల్లలకు మిఠాయిపంచిపెట్టిరి. అచ్చటివిద్యార్థులకు ఆనందము కలిగినది: ఇటీవలనె దీని శ్రీయుతకాశీనాథరావు వైద్య ఎం.ఏ., హైకోర్టు వకీలుగారు శ్రీయుతశర్మ గారి సతీమణి, శ్రీమతిరతన్ బాయిగారు, శ్రీమతిపార్వతీబాయిగారు దర్శించియుండిరి.

లెఫ్టెంటుకర్నలు బిరుదప్రదానము

మేజరు మెహదీనవాజు జంగు మహమ్మదు సర్కారువారికి లెఫ్టెంటుకర్నలు బిరుదము ప్రభుత్వము ప్రసాదించిరి

జిల్లా ప్రధానస్థలము మార్పు

అదిలాబాదు జిల్లాకు ప్రధానస్థలము ఆసిఫాబాదుగా ఉండగా దీనిని మార్పు అదిలాబాదునే ప్రధానస్థలముగా చేయువిషయము ఆలోచించుటకై కమిటీఏర్పడినది. [illegible]

సర్కారీబస్సు కిరాయలలో మార్పులు

ఆగస్టునుండి నగరపరిసరములందలి సర్కారీబస్సుల కిరాయలు తగ్గించబడుచున్నవి. ఇప్పటివరకు ౧౨ అణాల టిక్కెట్టు ౫, ౧౫, ౨౫, ౩౫ అణాల టిక్కెట్టులుగా జారీచేయబడుచున్నవి: అఫ్జల్ గంజునుండి సుల్తాన్ బజారువరకు కిరాయి ౧ అణా ఉండవలెనని ఆర్డరు చేయబడినది. ఇంకను కొన్ని మార్పులు చేయబడినవి: ఈక్రొత్త ఏర్పాటులు ఆయమార్గములవరకు ఉండును. ఈలోగా ఇంకను లాభము పొందినట్లు కనుపడినచో ఈపద్ధతి నిలిపి వేయబడును, అని ప్రభుత్వప్రకటన శాఖవారు తెలుపుచున్నారు.

వదంతి ఖండన

హైదరాబాదు నవాబు మొయినుద్దీను ఎండకాలము పాఠశాలకు సెలవు ప్రకటించుటకై ఆలోచించుచున్నారని స్థానిక పత్రికలలో వ్రాసినసంగతి అబద్ధము అని ప్రకటనశాఖవారు ప్రకటించినారు.

జంతువుల అంతర్జాతీయ ప్రదర్శనము

ఉస్మానియా ప్రతినిధి

సెప్టెంబరు మాసములో లిస్బనునగరము (స్పెయిను)లో జంతువుల ప్రదర్శనమునకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతినిధిగా డాక్టరు బి.కే. దాసుగారు ఎంచుకొనబడినారు. వీరిఖర్చులు ప్రభుత్వమువారిచ్చెదరు

జీతములో కోత్త ఫర్మాను

పోలీసు మొహతమిము మదద్గారను అబ్దుల్ రహిమానుగారు, పోలీసుసేవలో సగము అలవెన్సు యివ్వబడుచున్న మొహతమిమ్ కొని వారిమొదటి భాగ్యము ఇవ్వబడు మఘున ప్రభుత్వగారి ఫర్మాను జారీఅయినది.

మహమ్మదీయుడు క్రైస్తవ మతమునకు మారుట

అబ్దుల్ గఫూరుఅనునతడు షాహగంజపాఠశాల ఉపాధ్యాయుడు, ఈతడు తనమతమునువదలి క్రైస్తవమతమవలంబించెను అని పేరుమార్చుకొనెను. ఈమార్పు అంగీకరింపబడినది

సివిలు సర్వీసు పరీక్షలో పతకము పొందినవారు

దీనిలోవృత్తిను లెవరగురిలో యంగ్ హసనుంకరావు ఎం. ఏ.గారు అత్యుత్తములుగా తేలినందున వీరికి బంగారుపతకము ప్రభుత్వమువారిచ్చుటకు నిర్ణయించబడినది.

'తర్జుమాన్ అల్ ఖురాను'

ఈ పేరుగల పంచికల ప్రతులు (౨౫౦) ఒక్కొక్కనానికి రూకలు చొప్పున విద్యాశాఖకొరకై కొనుటకు ఆజ్ఞ అయినది

కరోడ్గిరినాజము రజతోత్సవపు చందా ఒసగుట

కరోడ్గిరి నాజముగారు, తమక్రిందియుద్యోగుల వద్ద ప్రభువుగారి రజతోత్సవమునకు శక్తికొలది చందాలివ్వవలెనని ఒక గష్టి జారీచేసినారు.

యువరాజపుత్రున కంకితము

అబ్దుస్సలాము సాహెబు ఒక పుస్తకము ఉర్దూలో "ముకదమా బారిహి కొయతు" అనుపద్యములు వ్రాసిరి దానిని ప్రభువుగారి బిడ్డలను మొహ్రంజాహ బహద్దరుగారి కంకితమిచ్చుటకు యువరాజాగారంగీకరించిరి

అధిక సహాయకాధికారి నియామకము

మున్సిపల్ కార్యాలయము (హైకోర్టు) నియామకమాత్రకు గుల్బర్గా జిల్లాలో సహాయక అధికారము ఉన్న పౌరుడిని అధిక సహాయకాధికారి (పదస్థాను) గా నియమింపబడినది.

నిజాం ప్రభుత్వపు బస్సులవలని ఆదాయము

వివిధవారములలో నిజాం సర్కారు రైల్వే బస్సు సర్వీసుల వలనవచ్చిన ఆదాయపు లెక్కల వివరములు ఏదాదెబ్బున వారి ప్రకటనద్వారా తెలియుచున్న ప్రకారము ఈ క్రింద తెలుపబడుచున్నవి:—

కాలము	ప్రయాణీకుల సంఖ్య	రూపాయలలో ఆదాయము
౩౦ ఏప్రిల్ ౧౯౩౫తో అంతమగు ౧౦ రోజులు	౧౫,౫౬,౫౩	౩౮,౯౬౩
పూర్వ సంవత్సరములో యిదే కాలమున	౧౧౯౨౨౬	౨౦౧౯౯
౧౦ మే ౧౯౩౫తో అంతమగు ౧౦ రోజులలో	౧౬౦౫౧౯	౩౫,౨౮౯
౧౯౩౪ లో యిదే కాలమున	౧,౨౩,౪౩	౨౧౫౯౧
౨౦ మే ౧౯౩౫తో అంతమగు ౧౦ రోజులలో	౧౭,౨౨౧	౩౬,౩౪౫
౧౯౩౪ లో యిదే కాలమున	౧,౨౩౧౪౩	౨౧౫౯౧
౩౧ మే ౧౯౩౫తో అంతమగు ౧౧ రోజులలో	౧౯౬,౫౫౦	౪౧,౨౦౩
౧౯౩౪ లో యిదే కాలమున	౧౩౫౪౬౪	౨౩౩౪౯
౧౦ జూన్ ౧౯౩౫తో అంతమగు ౧౦ రోజుల	౧౬౯౧౫౨	౩౬,౧౯౨
౧౯౩౪ లో యిదే కాలమున	౧౨౪౩౯౩	౨౨౩౬౨

ఆదిలాబాదు జిల్లా కార్యాలయ స్థలపు మార్పు

జిల్లాన్యాయాధిపతి అభిప్రాయము

ఆదిలాబాదు జిల్లా కార్యస్థలపు మార్పును గురించి జిల్లా న్యాయాధిపతిగారు తాలూకాదారుగారు ఈక్రింది విధముగా నివేదించిరి:—"జిల్లామార్పువలన కలిగెడు నష్టములను గురించి చాలకష్టములు కలుగుచున్నవి. ఆసిఫాబాదుస్టేషను గోద్దా రోడ్డు జయినపుడు ఒక కలుదియీరగరు. ఆరోజులలో మాబేదారుగారు న్యాయాధికారులు గారు ఉండిరి. ఆదరు ఆఫీసర్లతోపాటు నేను గూడ సభలో నుంటిని. అప్పుడు రామారావు గారు ఆసిఫాబాదునుండి జిల్లా కార్యాలయమును మార్పుటకు గల్గు గొప్ప కష్టములను చూపించుచు ఈ క్రింది విధముగ ఉపన్యసించిరి."

"ఆసిఫాబాదునుండి జిల్లా కార్యాలయము మార్చుటవలన కాలూకాదారీ ఆఫీసు జిల్లాకేంద్రమున ఉండవలయును. ఇట్లా కాక పన్ను చాల నష్టములు కలుగును. ఆసిఫాబాదు జిల్లాయందున్నది. ప్రతికాలూకాదారులు కలిసియుండవచ్చుగాని; కొందరు జిల్లాకార్యస్థలము గలచోట యుండలేక అధికారులతో కలసి అందరూ పనిచేయుటకు వీలుకలదో తెలియదు. ఆదిలాబాదు మార్పువలన జిల్లాయొక్క ఆదాయము తగ్గునని అభిప్రాయము. కాని ఆదిలాబాదు జిల్లాయొక్క ఒక కొనలో ఉన్న ఆదిలాబాదునకు చాల దూరము నుండి ప్రజలు వచ్చుటకు కష్టము. ఆదిలాబాదునుండి దూరము గానున్నవి కొన్నిటికి అక్కడనుండి చాలకష్టములు కలిగెను. రైలు మార్గము లేకుండా ఆసిఫాబాదుకు రైలు మార్గము కలదు. ఆదిలాబాదు అంతకంటె దూరమున ఉన్నది. ఇంకొక సంగతి ఏమనగా ఆసిఫాబాదుకు కొన్ని తాలూకాలనుండి సదుపాయము కలదు. స్థలము చేసి కట్టించిన భవనములు ఉన్నవి. వీటిని వదలుకొని పోవుటవలన నష్టము కలుగును. కాబట్టి జిల్లా ఆఫీసు ఆసిఫాబాదులో కొనసాగవలయునని."

కాలమాన నివేదిక

౮-౧౦-౧౩౪౮ ఫ తో అంతమగు వారము

క్షేత్రస్థితి

ఈవారములో మొత్తముమీద ప్రతిజిల్లాలోను వర్షము కురిసెను. రాయచూరుజిల్లాలో మొత్తముమీద ఒక దినము కొంచెముగ వర్షము పడెను. అన్ని చోట్లకంటె యెక్కువ వర్షము ఔరంగాబాదుజిల్లాలోని భోకర్దనులో కురిసెను; అక్కడ ౫.౨౮ అంగుళములవర్షము కురిసెను. గుల్బర్గాజిల్లాలో విశేషముగ అన్నిచోట్లకంటె తక్కువవర్షము అనగా ౦.౦౩ అంగుళములవర్షము కురిసెను. పరభణిజిల్లా ౧౬ అంగుళములు కురిసినది. వరంగలు, మెదకు, నల్లగొండ, ఉస్మానాబాదు, రాయచూరుజిల్లాలలో కొద్దిప్రదేశములలో యెక్కువ వర్షము కురిసెను. వాతావరణము చల్లగానుండెను. చల్లనిగాలి వీచుచుండెను ఆకాశము మేఘములచే కప్పబడియుండెను.

సైర్లు

ఖరీఫు పైర్లు పెరుగుచున్నవి. అక్కడక్కడ పైరు కోతలు జరుగుచున్నవి. కొన్ని చోట్లలో రబీపంటలు వేయుటకు ప్రారంభమైనది. కొన్నిచోట్లలో అబీభూములు దున్ని సిద్ధము చేయబడుచున్నవి.

నీరు; మేత

నల్లగొండజిల్లాలో కొన్నిచోట్ల పశువులమేత తక్కువగానున్నది. రాయచూరుజిల్లాలోను కొన్ని చోట్ల నీటి కొరత యున్నది. నల్లగొండ జిల్లాలో కొన్ని చోట్లలో త్రాగుటకునీరు తక్కువగానున్నది. వరంగల్లు, కరీంనగరము, నిజామాబాదు, మహబూబునగరము, నల్లగొండ, ఉస్మానాబాదుజిల్లాలలో పశువుల వ్యాధి యెక్కువగానున్నది.

ధాన్యముల చిల్లరధరలు

గోధుమలు	హాలీ రూ. ౧కి	౯౪ తోలాలు
బియ్యము	,,	౨౧౦ తోలాలు
జొన్నలు	,,	౧౮ తోలాలు

ప్రెస్ చేయబడిన ప్రత్తి

౨౦ జూను ౧౯౩౫తో అంతమగు వారములో మ. షు. నిజాం గారి రాష్ట్రమందలి కొట్టు (జిన్నింగు ఫ్యాక్టరీ) లలో ౧౫౫౫౭ ప్రత్తిబేళ్లు ప్రెస్ చేయబడినవి; గతసంవత్సరమిదే కాలమున ౧౨౬౮ ప్రత్తి బేళ్లు ప్రెస్ చేయబడియుండెను. ఈ యాగుష్టులో జూను ౨౨ తేదివరకు మొత్తము ౭౮,౭౩౪ ప్రత్తి బేళ్లు ప్రెస్ చేయబడినవి; గతసంవత్సరమిదే కాలమున మొత్తముమీద ౬౬౦౬౧ బేళ్లు ప్రెస్ చేయబడినవి.

మెదకు సూబేదారుగారి భోన్ గిరి పరిశీలన

మెదకుసూబేదారుగారు ఇటీవల భోన్ గిరి సందర్శించి భోనగిరికార్యాలయములను, జైలు, స్కూలు, మా ర్కెటు పరిశీలించిరి.

ఉద్యోగకాలము పొడిగింపు

ఖాన్ బహద్దరు అబ్దుల్ మజీదుఖాన్ సాహెబు భువనగిరి సుబేదారు గారి ఉద్యోగకాలము ఆరు మాసములవరకు పొడిగింపబడినది.

ప్రతివారపు అంటువ్యాధులని వేదిక

ప్లేగు

౭ జూలై ౧౯౩౫తో అంతమగు వారమందు హైదరాబాదు నగరములోను, సరిహద్దు గ్రామములలోను ప్లేగువ్యాధికి గురి అయినవారు లేరు. ఏయింట్లోగాని ప్లేగు సోకిన యెలుకలు పట్టబడలేదు. ఎలుకలను పట్టి తెచ్చువారికి బహుమతులు నొసగుచుండిరి. ఎలుకలకొలుగులు గంధకపుపొగ వేయబడి క్రొత్త బందుచేయుచుండెను.

మెదడువెన్నెముక జ్వరము

ఈవారములో పబ్లిక్ ఆసుపత్రులలోకి మెదడువెన్నెముకజ్వర వ్యాధిగ్రస్తులెవరును రాలేదు.

స్ఫోటకము, కలరా

స్ఫోటకము తగిలినవారుగాని, కలరా తగిలినవారు గాని యెవరును పబ్లిక్ ఆసుపత్రికి రాలేదు.

ఇన్ఫ్లుయెంజా

పబ్లిక్ ఆసుపత్రికి యిన్ఫ్లుయెంజా గలవారెవరును చేరలేదు. కాని ఉస్మానియా దవాఖానా మొదలగు దవాఖానాలలో ౧ ఇతరములు ౧౧౧౧ మంది యిన్ఫ్లుయెంజా తగిలిన వారు చికిత్స కైవచ్చిరి.

ఆబ్కారీశాఖ స్టోరు పరిశీలన

కరీంనగరము సుబేదారుగారు ఆబ్కారీ ఆఫీసు స్టోరును ఒకరోజునుండి పరిశీలించుచుండెను. ఇప్పుడు పరిశీలన ముగిసినది. రికార్డుల బాగున్నవనిరి.

రాకపోకలు

రాజాధర్మ గారు జోగిపేట నుండి హైదరాబాదునకు ౧౧ న తేదిన ౧౯౩౫ న ప్రవేశించిరి. నిజాం బాదుగారు సత్రమునందు ఉన్నారు. ఈ ప్రయాణ నిమిత్తము వారి మహారాజుగారిని కలసి కొన్ని విషయములు మాట్లాడిరి.

కొత్తగా కనిపెట్టబడిన "గొనొరామింటు" గనేరియా ఔషధము

REGD. Gonomint FOR GONORRHOEA GERMAN MAKE

మూటకట్టు ప్రమాదము లేకుండ నీవు పూర్తిగా ఆరోగ్యము పొందగలవు. గొనోమింటు తీసుకొన్న వెంటనే వ్యాధి లక్షణములు పోగొట్టును. మూత్రమునందు మంట, దురద, మొదలగు బాధలు, ఇతరరోగములు తగ్గును. గుణమిచ్చెడి యీ మందు సామాన్యమైనది. ఒక సీసా ధర రూ. ౩-౦-౦. పోస్టుఖర్చులు ప్రత్యేకము. ప్రతి మందుల దుకాణములో దొరుకును.

సోల్ ఏజెంట్లు:—Kader & Co.,
126 (G. K.) Abdul Rahman street
Bombay 3

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

The Central Bank of India, Ltd., HeadOffice- Bombay.

వాటాలుగా విక్రయింపబడిన మూలధనము..........రూ. ౨, ౩౬,౦౦,౦౦౦
చెల్లింపబడిన వాటాల మొత్తము................రూ. ౧, ౬౮, ౧౮,౦౦౦
రిజర్వుఫండు ... ...రూ. ౭౦,౦౦,౦౦౦

హెడ్ ఆఫీసు:— బొంబాయి

బ్రాంచీలు మ. ఘ. వ. నిజాం రాష్ట్రములో హైదరాబాదు—దక్కను, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, సైలు, లాటూరు, రాయచూరు, వరంగల్లులోనుగలవు.

ఇండియా అంతటను ౬౦ బ్రాంచి కార్యాలయములు, మరియు పే ఆఫీసులు గలవు.

హైదరాబాదు కార్యాలయములో జెనానాస్త్రీల సౌకర్యమునకై పర్దాయేర్పాట్లుగల స్త్రీల శాఖయొకటి ప్రత్యేకముగా యేర్పరుచబడియున్నది. కాబట్టి జెనానాస్త్రీలిప్పుడు బ్యాంకువ్యవహారము యథాగా జరుపుకొనవచ్చును.

అన్ని విధములైన బ్యాంకు పనులు జరుపబడును

సికింద్రాబాదులో జీవరక్షా ప్రచారము

[illegible]

పురపాలక సంఘ సమావేశము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కత్తితో పొడచుట

[illegible]

[illegible]

ప్రకృతి-చికిత్సాలయం

[illegible]

లాహోరులో ఆందోళన విరమించుట

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఉర్దూ భాషను గూర్చి గొప్ప స్తుతి

మౌలానా ఖాజా హసన్ నిజామిగారి ఉపన్యాసము

[illegible]

[illegible]

జాతిసమితితో అబిసీనియా ఆశ వదలుకొనుట

ఇటలీ అబిసీనియా యుద్ధసన్నాహములు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

బెంగాలు డిటెన్యూల విడుదల

[illegible]

గోలకొండ పత్రిక
శ్రీయువనామ సం॥ ఆషాఢ బ॥ 2
సోమవారము

రాజద్రోహ శబ్దార్థమునకు హద్దులు

కలకత్తా ప్రధాన న్యాయస్థానమందు (హైకోర్టు) న్యాయమూర్తులగు లార్టువిలియంస్, మరియు జాక్ గారలు కమల్ క్రిష్ణ సర్కారుగారిపై మోపబడిన రాజద్రోహమను నేరమును త్రోసి వేయుచు యిచ్చినతీర్పు భారత దేశచరిత్రయందు చిరస్మరణీయముగనుండగలదు. ఈతీర్పును విని ఉప్పొంగనివ్యక్తిగాని, ప్రజలుగాని లేరని చెప్పుట అతిశయోక్తిగాదని తలంచెదము.

ఇంతకాలమువరకును మన భారత దేశమున ప్రభుత్వాధికారులు బోల్షివిజమునుగూర్చియు, కమ్యూనిజమునుగూర్చియు ప్రచారము చేయుట రాజద్రోహశాసన ప్రకారము నేరమగు ననునమ్మకముతోనేయుండిరి. కమ్యూనిజమును గూర్చిన గ్రంథములనేకములు ప్రభుత్వమువారిచే యీ భావములోనే నిషేధింపబడియుండెను. భారతరాష్ట్రములో కమ్యూనిస్టు ఉద్యమముతో సంబంధముగల కారణముచే కొందరు అరెస్టు చేయబడి బంధితులైయున్నారు.

నేడు దేశమందలి హైకోర్టులన్నిటిలోగొప్పది, బోల్షివిజము, కమ్యూనిజములు మంచి ప్రభుత్వవిధానములని చెప్పుచు, అవివయములు పలువురిలో ప్రచారముచేయుట ఇండియాలో రాజద్రోహము కాజాలదు, అని తీర్పుచెప్పినది. ఈ తీర్పు బెంగాలీయువకసంఘమువారి యాజమాన్యమున శ్రద్ధానంద్ పార్కులోయిచ్చిన ఉపన్యాసమునకై కమల్ కుమార్ సర్కార్ గారిమీద మోపబడిన రాజద్రోహ నేరముసందర్భమున చెప్పబడినది ఇంతకును ఆయుపన్యాసములో చెప్పబడినదేమి? న్యాయమూర్తులఅభిప్రాయములో ఆయుపన్యాసమందు "బోల్షివిక్ పరిపాలనావిధానము (ఇది యిపుడురష్యాలోనుండునది) పూంజీదారుల పరిపాలనావిధానమని సాధారణముగా పిలువబడువిధానమునకంటె, అనగా యిపుడుండుపరిపాలనావిధానమునకంటె,మంచిదని శిఫారసు చేయుటతప్ప మరేమియు లేదు. "ఇటువంటి ఉపన్యాసములు రాజద్రోహములగునని చెప్పుట నిజముగా అవివేకము. ఏలనన, అటులైనచో యిపుడుండు పరిపాలనావిధానము మంచిదికాదనియు, యింకొక పరిపాలనావిధానము మంచిదనియు నిరూపించుటకై చేయుప్రతివాదము గూడ ప్రభుత్వద్వేషమునకు త్రోపతీయునవచ్చును. అందునే అట్టిఅభిప్రాయములు ప్రభుత్వమును ద్వేషపాత్రము చేయునని చెప్పవచ్చును. మరియొకపరిపాలనావిధానమును సూచించుటవలన యిపుడుండు ప్రభుత్వము తప్పక అవమానముపాలు గావలసినఅవసరము లేదు" అని న్యాయమూర్తులు చెప్పిరి.

తీర్పులో గమనించదగిన యింకొకయంశమేమనగా కమ్యూనిజము బోల్షివిజము యిప్పటిపరిపాలనావిధానముకంటె మంచిదని వాదించుట నేరమనిఒప్పుకొనుచో ఇండియాలో వాక్స్వాతంత్ర్యపుహక్కునకు భంగముకలుగును. న్యాయమూర్తులకు తెలిసినంతవరకును యిండియాలో ప్రజలకువాక్స్వాతంత్ర్యపుహక్కు ఉన్న దేకాని లేదనుమాటలేదు. ప్రభుత్వమువారు పైన చర్చింపబడినటువంటి ఉపన్యాసములకై ప్రాసెక్యూషనులుచేయుటవలన వాస్తవమునకువాక్స్వాతంత్ర్యములేనేలేని జర్మనీ, ఇటలీలలో గైకొనబడునట్టి చర్యలను గైకొనుటకు ప్రభుత్వమువారిష్టపడుచున్నారనుభావము ప్రజలలో యేర్పడును. కాబట్టి యిట్టిప్రాసెక్యూషనులను జేయుట వివేకముకాదని న్యాయమూర్తులు హెచ్చరించిరి.

